Pre –Event Lecture Series, Roadshow and Exhibition on

"NANO SCIENCE & TECHNOLOGY"

Organized by: Department of Chemistry

(In collaboration with Tenth Bangalore India Nano Karnataka Science and Technology Promotion Society (KSTePS)

15th November, 2018

Inviting the Guests by Mr. Updrashta Lakshmanasuri, Science Promoter, Krishna Dt.

Dr. V. Narayana Rao, Principal being honoured with a bouquet

Dr. B.L.V. Prasad, FASc, Senior Scientist, CSIR, NCL-Pune honoured with a bouquet

Sri T. Bhagya Kumar, Convenor honoured with a bouquet

Dr. Ramakrishna Matte, Scientist, Centre for Nano and Soft Material Sciences, Bangalore honoured with a bouquet

Sri V. Hema Chandra Rao, President honoured with a bouquet

Lighting of the lamp

Presidential remarks by Dr. V. Narayana Rao, Principal

Talk by Mr. Updrashta Lakshmanasuri

Participants at the Programme

Theme of the Programme by Sri T. Bhagya Kumar, Convenor

TECHNICAL SESSION - I

Lecture by Dr. B.L.V. Prasad, FASc, Senior Scientist, CSIR, NCL-Pune about the Introduction of Nano Science

TECHNICAL SESSION - II

Dr. Ramakrishna Matte, Scientist, Centre for Nano and Soft Material Sciences, Bangalore about the application nano materials in various fields

Interactive talk by Dr. B.L.V. Prasad, FASc, Senior Scientist, CSIR, NCL-Pune

Felicitation to the Resource Persons

Vote of thanks by Dr. G. Krishnaveni, Head, Dept. of PG Chemistry

EXHIBITION



Pre –Event Lecture Series, Roadshow and Exhibition on

"NANO SCIENCE & TECHNOLOGY"

Organized by: Department of Chemistry

(In collaboration with Tenth Bangalore India Nano Karnataka Science and Technology Promotion Society (KSTePS)

15th November, 2018

REPORT

The Department of Chemistry of KBN College organized a Pre-Event Lecture Series, Roadshow and Exhibition on Nano Science & Technology in collaboration with Tenth Bangalore India Nano Karnataka Science and Technology Promotion Society (KSTePS) on 15th November 2018. In this event Dr. B.L.V. Prasad, FASc, Senior Scientist, CSIR, NCL-Pune delivered an informative talk on Introduction to Nano Science. He clarified the queries why nano science is generating so much interest and what is nano scale science how the fundamental properties of matter change at the nano scale. Dr. Ramakrishna Matte, Scientist, Centre for Nano and Soft Material Sciences, Bangalore explained the application of nano materials in various fields like medicinal, textile, paints etc.

Paper Clippings – Poster Release – 29/10/2018

15న నానో టెక్నాలజీపై జాతీయ సదస్సు

పాతబస్తీ, అక్టోబర్ 29: కాకరపర్తి భవనారాయణ కళాశాలలో నవంబర్ 15వ తేదీ 'నానో శాస్త్రం - ప్రాముఖ్యత - ఉపాధి అవకాశాలు' అంశంపై జాతీయ సదస్సు, నమూనాల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుకుంట్ల శ్రీనివాస్ చెప్పారు. ఈ సందర్భంగా సదస్సు పోస్టర్‌ను కళాశాల ఆవరణలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో నానో శాస్త్ర పరిశోధకులు, శాస్త్రవేత్త డాక్టర్ భాగవతుల ప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలకు సాంకేతికత మరింత చేరువ చేసే క్రమంలో నానో శాస్త్రం చాలా కీలకమైన భూమికను పోషించనుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణ రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్‌కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టీ భాగ్యకుమార్, భౌతిక శాస్త్ర సీనియర్ అధ్యాపకులు ఉపద్రష్ట లక్ష్మణసూరి సంధానకర్తగా వ్యవహరించారు.

ANDHRA BHOOMI

పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్, ప్రసాద్, ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు

15న కేబీఎన్‌లో నానో టెక్నాలజీపై జాతీయ సదస్సు

▸▸ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుకుంట్ల శ్రీనివాస్

వన్‌టౌన్, అక్టోబరు 29 : కేబీఎన్ కళాశాలలో నవంబరు 15వ తేదీన 'నానో శాస్త్రం - ప్రాముఖ్యత - ఉపాధి అవకాశాలు' అంశంపై జాతీయ సదస్సు, నమూనాల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుకుంట్ల శ్రీనివాస్ చెప్పారు. సోమవారం కళాశాల ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో సదస్సు పోస్టర్‌ను నానో శాస్త్ర పరిశోధకులు, శాస్త్రవేత్త డాక్టర్ భాగవతుల ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగళూరు నానో ఇండియా దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కర్నాటక స్టేట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రమోషన్ సొసైటీ నేషనల్ కెమికల్ లేబరేటరీ (పూణె) సహకారంతో దేశ వ్యాప్తంగా నానో శాస్త్రం- ప్రాముఖ్యతపై సదస్సులు, నమూనాల ప్రదర్శన నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా నవంబరు 15న కళాశాల ప్రాంగణంలో కూడా నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సదస్సులో నేషనల్ కెమికల్ లేబరేటరీకి చెందిన శాస్త్రవేత్తలు, నానో అధ్యయనం, ఉపాధి అవకాశాలు సాంకేతికతపై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్‌కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్, భౌతిక శాస్త్ర సీనియర్ అధ్యాపకులు ఉపద్రష్ట లక్ష్మణసూరి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 30 October 2018
https://epaper.andhrajyothy.com/c/33545978

15న కేబియన్‌లో నానో టెక్నాలజీ జాతీయ సదస్సు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పాలక వర్గ సభ్యులు

వన్‌టౌన్, అక్టోబర్ 29 (ప్రభన్యూస్):పశ్చిమాన గల కేబియన్ కళాశాలలో నవంబర్ 15వ తేదీన నానో శాస్త్రం -ప్రాముఖ్యత- ఉపాధి అవకాశాలు అనే అంశంపై జాతీయ సదస్సు, నమూనాల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాస్ చెప్పారు. ఈ సదస్సుకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం కళాశాల కమిటీ కార్యాలయంలో నిర్వహించారు. నానోశాస్త్ర పరిశోధకులు, శాస్త్రవేత్త డాక్టర్ భాగవతుల ప్రసాద్ చేతుల మీదగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగుళూరు నానో ఇండియా దశమ వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని కర్నాటకస్టేట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రొమోషన్ సొసైటీ నేషనల్ కెమికల్ లేబోరేటరీ (పూణే) సహకారంతో దేశ వ్యాపితంగా నానో శాస్త్రం- ప్రాముఖ్యతపై సదస్సులు, నమూనాల ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగానే అమరావతి పరిధిలో ఉన్న కేబియన్ కళాశాల సహకారంతో జిల్లా పరిసర ప్రాంతాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నానోశాస్త్రవేత్తల నానో అధ్యయనం, ఉపాధి అవకాశాలు సాకేంతికతపై ప్రసంగాలు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్ధులు, అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్‌కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టీ. భాగ్యకుమార్, భౌతికశాస్త్రసీనియర్అధ్యాపకులు ఉపద్రష్టలక్ష్మణసూరి సంధానకర్తగా వ్యవహరించారు.

విజయవాడ ఆంధ్రప్రభ Tue, 30 October 2018
epaper.prabhanews.com/c/33545788

15న నానోశాస్త్రంపై సదస్సు

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొత్తపేట కేబీఎన్ కళాశాలలో నవంబరు 15వ తేదీన నానో శాస్త్రం-ప్రాముఖ్యత-ఉపాధి అవకాశాలు అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు, నమూనాల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమ గోడప్రతులను శాస్త్రవేత్త భాగవతుల ప్రసాద్ చేతుల మీదుగా కళాశాలల ప్రాంగణంలో సోమవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ బెంగళూరు నానో ఇండియా దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కర్ణాటక స్టేట్ అండ్ టెక్నాలజీ ప్రొమోషన్ సొసైటీ, నేషనల్ కెమికల్ లాబోరేటరీ(పుణె) సహకారంతో దేశవ్యాప్తంగా ఈ కార్యక్రాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నేషనల్ కెమికల్ లేబోరేటరీకి సంబంధించిన శాస్త్రవేత్తలు, నానో అధ్యయనం, ఉపాధి అవకాశాలు సాంకేతికతపై ప్రసంగాలు చేస్తారని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ వి.నారాయణరావు నవీన్‌కుమార్, భాగ్యకుమార్, లక్ష్మణకుమారి పాల్గొన్నారు.

గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న భాగవతులు ప్రసాద్ తదితరులు

EENADU

NATIONAL MEET ON NANO TECH ON NOV 15

Nano Technology Research professor Dr Prasad along with college staff releasing a poster of seminar on Nano Technology in Vijayawada on Monday

OUR BUREAU

Vijayawada: A national seminar and exhibition on 'Nano Technology-Importance and Job Opportunities' would be held at KBN College here on November 15, according to the college secretary and correspondent, T Srinivas.

A poster was released on the occasion by Nano Technology Research professor Dr B Prasad on Monday.

Speaking on the occasion, Prasad said seminars and meetings were organised across the country with the support of Karnataka State Science and Technology Promotion Society and the National Chemical Laboratory, Pune on Nano Technology and its importance and job opportunities.

He said that professors and research scholars from National Chemical Laboratory would participate and speak at the seminar. He said that the students would be briefed about the development in Medicine, Electronics, Agriculture, Chemical manufacturing through Nano Technology.

The college principal Dr V Narayana Rao, vice-principal Dr Naveen Kumar and others were present.

THE HANS INDIA Tue, 30 October 2018
epaper.thehansindia.com/c/33547989

15న కేబీఎన్‌లో నానో టెక్నాలజీపై జాతీయ సదస్సు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కేబీఎన్ కళాశాలలో నవంబర్ 15వ తేదీన 'నానో శాస్త్రం-ప్రాముఖ్యత-ఉపాధి అవకాశాలు' అంశంపై జాతీయ సదస్సు, నమూనాల ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఆ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుకుంట్ల శ్రీనివాస్ చెప్పారు. ఆ సదస్సు పోస్టర్‌ను కళాశాల ఆవరణలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో నానో శాస్త్ర పరిశోధకులు, శాస్త్రవేత్త డాక్టర్ భాగవతుల ప్రసాద్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ బెంగళూరు నానో ఇండియా దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కర్నాటక స్టేట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రమోషన్ సొసైటీ నేషనల్ కెమికల్ లేబొరేటరీ (పూణె) సహకారంతో దేశ వ్యాపితంగా నానోశాస్త్రం-ప్రాముఖ్యతపై సదస్సులు, నమూనాల ప్రదర్శన నిర్వహిస్తుందన్నారు. అమరావతి పరిధిలోని కేబీఎన్ కళాశాల సహకారంతో జిల్లా పరిసర ప్రాంత విద్యార్థులు, అధ్యాపకులకు నానో శాస్త్రంపై మరింత అవగాహన కల్పించేందుకు నవంబర్ 15వ తేదీన జాతీయ స్థాయి సదస్సును, నమూనాల ప్రదర్శనను కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసినట్లు వివరించారు. ఈ సదస్సులో నేషనల్ కెమికల్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న తూనుకుంట్ల శ్రీనివాసు, డాక్టర్ బీ.ప్రసాద్ తదితరులు

లేబొరేటరీకి చెందిన శాస్త్రవేత్తలు నానో అధ్యయనం, ఉపాధి అవకాశాలు సాంకేతికతపై ప్రసంగాలు చేస్తారని పేర్కొన్నారు. వైద్యం, ఎలక్ట్రానిక్స్, వ్యవసాయం, రసాయనిక ఉత్ప్రేరకాలు వంటి రంగాలను నానో శాస్త్రం ద్వారా ప్రభావితం చేసే పలు అంశాలకు సంబంధించి ఈ సదస్సులో విద్యార్థులకు వివరిస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలకు సాంకేతికత మరింత చేరువ చేసే క్రమంలో నానో శాస్త్రం చాలా కీలకమైన భూమికను పోషించనుందని వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్‌కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టీ.భాగ్యకుమార్, భౌతికశాస్త్ర సీనియర్ అధ్యాపకులు ఉపద్రష్ట లక్ష్మణసూరి సంధానకర్తగా వ్యవహరించారు.

సాక్షి Tue, 30 October 2018
epaper.sakshi.com/c/33545664

సదస్సు పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

Paper Clippings – 16/11/2018

నానో టెక్నాలజీదే భవిష్యత్

- నేషనల్ కెమికల్ లేబొరేటరీ (పూణె) శాస్త్రవేత్త డాక్టర్ భాగవతుల ప్రసాద్
- కేబీఎన్‌లో నానోశాస్త్రం-ప్రాముఖ్యతపై నమూనాల ప్రదర్శన

మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ భాగవతుల ప్రసాద్, హాజరైన విద్యార్థులు

పనిటౌన్ (విజయవాడ పశ్చిమ): అందుబాటులోకి వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా రానున్న కాలమంతా నానో టెక్నాలజీదేనని నేషనల్ కెమికల్ లేబొరేటరీ (పూణె) శాస్త్రవేత్త డాక్టర్ భాగవతుల ప్రసాద్ అన్నారు. బెంగుళూరు నానో ఇండియా దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కేబీఎన్ కళాశాల, కర్నాటక స్టేట్ సైన్స్ అండ్ టెక్నాలజీ సొసైటీ, నేషనల్ కెమికల్ లేబొరేటరీ (పూణె), సహకారంతో ఆ కళాశాల ప్రాంగణంలో గురువారం నానోశాస్త్రం-ప్రాముఖ్యతపై సదస్సు, నమూనాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాసు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాగవతుల ప్రసాద్ మాట్లాడుతూ నానో టెక్నాలజీపై ప్రపంచ వ్యాప్తంగా విస్తృత స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా నానో టెక్నాలజీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఏపీలో కేబీఎన్ కళాశాలను ఎంపిక చేసుకున్నామన్నారు. సెంటర్ ఫర్ నానో అండ్ సాఫ్ట్ మెటల్ సైన్సెస్ (బెంగుళూరు) శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ మట్టి మాట్లాడుతూ గడిచిన రెండు శతాబ్దాలలో జరిగిన సాంకేతిక ప్రగతి ఒక్క ఎత్తయితే నానో టెక్నాలజీపై ప్రస్తుతం కొనసాగుతున్న దశాబ్ద కాలం ఒకటన్నారు. ఆప్కాస్ట్ రీజనల్ సైన్స్ సెంటర్ సైన్స్ ప్రమోటర్ ఉపద్రష్ట లక్ష్మణసూరి మాట్లాడుతూ నానా టెక్నాలజీలో లోతైన అధ్యయనాలుకొనసాగుతున్నాయన్నారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు వంకదార హేమచంద్రరావు, తూనుగుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ బెంగుళూరు, పూణె కేంద్రాలుగా చేసుకొని పలు జాతీయ సంస్థలు నానో టెక్నాలజీపై విస్తృత పరిశోధనలు కొనసాగిస్తున్నాయన్నారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షత వహించగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ ఈ.వరప్రసాద్, డాక్టర్ కే.నవీన్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ పీఎల్ రమేష్, ప్రొఫెసర్ టి.భాగ్యకుమార్ అధ్యాపకురాలు డాక్టర్ జి.కృష్ణవేణి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నానో ప్రదర్శన

కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన విద్యార్థులు ప్రదర్శనను తిలకించి నానో టెక్నాలజీ ఏ విధంగా పని చేస్తుంది, ఏ విధంగా మార్పులు చోటు చేసుకుంటాయి, మానవాళికి ఎలా ఉపయోగం అనే అంశాలను వివిధ నమూనాల ద్వారా తెలుసుకున్నారు.

సాక్షి Fri, 16 November 2018
epaper.sakshi.com/c/34820086

నానో టెక్నాలజీతో విస్తృత ప్రయోజనాలు

- శాస్త్రవేత్త డాక్టర్ భాగవతుల ప్రసాద్

పనిటౌన్, నవంబరు 15 : నానో టెక్నాలజీతో మానవాళికి విస్తృత ప్రయోజనాలు లభ్యమవుతున్నాయని నేషనల్ కెమికల్ లేబొరేటరీ (పూణె) శాస్త్రవేత్త డాక్టర్ భాగవతుల ప్రసాద్ అన్నారు. బెంగళూరు నానో ఇండియా దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కేబీఎన్ కళాశాల, కర్నాటక స్టేట్ సైన్స్ అండ్ టెక్నాలజీ సొసైటీ, నేషనల్ కెమికల్ లేబొరేటరీ సహకారంతో ఆ కళాశాల ప్రాంగణంలో గురువారం నానో శాస్త్రం - ప్రాముఖ్యతపై సదస్సులు, నమూనాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాసు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ భాగవతుల ప్రసాద్ మాట్లాడుతూ రానున్న కాలం నానో టెక్నాలజీదేనన్నారు. ఈ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నానో టెక్నాలజీ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. దేశ వ్యాప్తంగా నానో టెక్నాలజీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రంలో విజయవాడ కేబీఎన్ కళాశాలను ఎంపిక చేసుకున్నామన్నారు. ఆప్కాస్ట్ రీజనల్ సైన్స్ సెంటర్ సైన్స్ ప్రమోటర్ ఉపద్రష్ట లక్ష్మణసూరి మాట్లాడుతూ నానో టెక్నాలజీ ద్వారా మానవ జీవనంలో పెనుమార్పులు చోటు చేసుకోనున్నాయని చెప్పారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు వి.హేమచంద్రరావు,

మాట్లాడుతున్న డాక్టర్ భాగవతుల ప్రసాద్

టి.శ్రీనివాసు మాట్లాడుతూ బెంగళూరు, పూణె కేంద్రాలుగా పలు జాతీయ సంస్థలు నానో టెక్నాలజీపై విస్తృత పరిశోధనలు కొనసాగిస్తున్నాయన్నారు. తమ కళాశాల ఆయా కేంద్రాలకు అనుబంధంగా కొనసాగాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్, డాక్టర్ కె.నవీన్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ పి.ఎల్.రమేష్, కెప్టెన్ టి.భాగ్యకుమార్ అధ్యాపకురాలు డాక్టర్ జి.కృష్ణవేణి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నానో ప్రదర్శన

బెంగళూరు నానో ఇండియా దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కేబీఎన్ కళాశాల, కర్నాటక స్టేట్ సైన్స్ అండ్ టెక్నాలజీ సొసైటీ, నేషనల్ కెమికల్ లేబొరేటరీ సహకారంతో కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.

శాస్త్రవేత్తలు, అధ్యాపకులు విద్యార్థులకు నానో టెక్నాలజీపై అవగాహన కల్పించారు.

andhra jyothi 16-11-2018

భవిష్యత్తు నానో సాంకేతికతదే

జ్యోతి వెలిగిస్తున్న కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్

చిట్టినగర్, న్యూస్‌టుడే: నానో టెక్నాలజీతో మానవాళికి విస్తృత ప్రయోజనాలు లభ్యమవుతున్నాయని, భవిష్యత్తు నానోదేనని నేషనల్ కెమికల్ లేబోరేటరీ(పుణె) శాస్త్రవేత్త డాక్టర్ బాగవతుల ప్రసాద్ అన్నారు. బెంగళూరు నానో ఇండియా దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కేబీఎన్ కళాశాల, కర్ణాటక స్టేట్ సైన్స్ అండ్ టెక్నాలజీ సొసైటీ, నేషనల్ కెమికల్ లేబోరేటరీ సహకారంతో నానో శాస్త్రం-ప్రాముఖ్యతపై సదస్సు, నమూనాల ప్రదర్శన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నానో టెక్నాలజీపై ప్రపంచ వ్యాప్తంగా విస్తృత స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఈరంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో నానో టెక్నాలజీ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విజయవాడ కొత్తపేటలో ఉన్న కేబీఎన్ కళాశాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. సెంటర్ ఫర్ నానో అండ్ సాఫ్ట్ మెటల్ సైన్సెస్ శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ నానో టెక్నాలజీ పూర్తిగా అందుబాటులోకి వస్తే మానవ జీవితంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయని అన్నారు. ఆప్కాస్ట్ రీజనల్ సైన్స్ సెంటరు సైన్స్ ప్రమోటర్ ఉపద్రష్ట లక్ష్మణసూరి మాట్లాడుతూ నానో టెక్నాలజీలో లోతైన అధ్యయనాలు కొనసాగుతున్నాయన్నారు. ముందుగా కళాశాల కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాస్, అధ్యక్షులు వంకదార హేమచంద్రరావు జ్యోతి ప్రకాశనం చేశారు. అనంతరం పలు కళాశాలలకు సంబంధించిన విద్యార్థులు నానో టెక్నాలజీపై ప్రదర్శించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపల్స్ వి.నారాయణరావు, టి.బాగ్యకుమార్, వరప్రసాద్, నవీన్‌కుమార్, పీఎల్ రమేష్, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

eenadu 16-11-2018